# 15

# నీకు అన్యాయం జరిగినప్పుడు మేలు చేయుట (5:7-12)

నా చుట్టూ ఉన్నవారు బహుశ నా గురించి ఏదో ఒకటి గ్రహించే ఉంటారు: నేను విమర్శకు లోనవడానికి ఇష్టపడను! నేను తప్పు చేస్తానని, నేను దేనిలో ఒకదానిలో తప్పానని, నా ప్రయత్నాలు తప్పుదోవపట్టబడినవి అని చెప్పుట నేను ఇష్టపడను. "నీవు *నిర్మాణాత్మకమైన* విమర్శలను అభినందిస్తావనుకుంటా" అని ప్రజలు నా ప్రక్కకు చేరి గుసగుసలాడుచుంటారు, నేను వారిని అభినందిస్తాను, కానీ నాకది ఇష్టం లేదు. ఎందుకంటె అది నిర్మాణాత్మకమైనదైనా కాకపోయినా, అది ఇంకను విమర్శయే. నేను కలవరపడుటను మీరు చూడాలనుకుంటే, విమర్శలు నాకు తగినవి కావు అని నాకు నమ్మకం కలగాలి. అయ్యో! అది నిజానికి విమర్శ మనస్సును ఉడికిస్తుంది. ఇది మనమందరం పాలుపంచుకున్న సమస్యయే.

సున్నితమైన మానవ అహం. "నేను జూదగాన్నే అయితే నేనొక్కడనే అలా అనుకొనువాడను కాదని నేను పందెము కాస్తా" అన్నట్టుగా ఉన్న ఒక పాత మాటను చూస్తే ఆ తలంపులు లేదా భావాలు మన సంఘర్షణలోనుంచి కలిగినవే, అవే నేడు అనేక గేయాలకు, చిత్రాలకు, టీ.వి. కార్యక్రమాలకు మరియు పుస్తకాలకు ఆధారమవుతున్నాయి.

మనకు కలిగిన హాని లేదా బాధలన్నీ విమర్శనుండి వచ్చునవి కాకపోవచ్చు. అవి నానా మార్గాలగుండా రావచ్చును. ప్రతికూలమైన కార్యాలయ స్థలాలనుండి, యింటి గొడవలనుండి (తలిదండ్రులనుండి లేక వివాహ సంబంధములనుండి), లేక స్నేహితులు చేసిన పొరపాట్లవల్లా ఈ భావాలు కలుగవచ్చు. యాకోబు 5వ అధ్యాయములోని వాక్యభాగములో క్రైస్తవులు సహించుచున్న బాధ మరియు వారియెడల చెడుగా ప్రవర్తించుట అనునది ధనవంతుల ద్వారా వారు పొందుతున్న దూషణ మరియు శ్రమలైయున్నాయి. మనము ధనికుల పాపములను ఆలోచించినప్పుడు (వారు ధనమును కూడబెట్టుకొనుట, వారి కోతవారి కూలిని చెల్లించకుండ పోవుట, అమాయకులను ఎదిరించుట, లేదా చంపుట, 5:1-6), వారు ఏవిధంగా పగతోను మరియు ప్రతీకార ఆలోచనలతో నిండియున్నారో చూడ వచ్చును. ప్రార్థనలు ప్రకటన 6:10లో బలిపీఠము క్రింద వధింపబడిన ఆత్మలు కేకలు వేయుటను పోలియుంది: "నాథా, సత్యస్వరూపీ, పరిశుద్ధుడా, యెందాక తీర్పు తీర్చకయు, మా రక్తము నిమిత్తము భూనివాసులకు ప్రతిదండన చేయకయు ఉందువని బిగ్గరగా కేకలు వేసిరి."

కానీ దేవుడు పగ మరియు ప్రతీకారములకంటెను మంచి ఆలోచన కలిగియున్నాడు, యాకోబు ఆ ప్రత్యామ్నాయాన్ని బయలుపరుచుచున్నాడు. యాకోబు తప్పు జరిగినప్పుడు విశ్వాసమనునది ప్రపంచానికి భిన్నముగా ఏ విధంగా ప్రతిస్పందిస్తుందో చూపిస్తాడు. యాకోబు చూపించు మార్గము నాలుగు ఆజ్ఞల రూపంలో యివ్వబడింది. మొదటి రెండు సకారాత్మకమైనవి, మిగిలిన రెండు వ్యతిరేకార్థకమైనవి.

## "ఓపిక కలిగియుండుడి" (5:7)

మొదటి ఆజ్ఞ 7వ వచనములో కనుగొనబడును: "ప్రభువు రాకడవరకు ఓపిక కలిగియుండుడి; చూడుడి; వ్యవసాయకుడు తొలకరి వర్షమును కడవరి వర్షమును సమకూడు వరకు విలువైన భూఫలము నిమిత్తము ఓపికతో కాచుకొనుచు దానికొరకు కనిపెట్టును గదా." ఓపిక కలిగియుండుడి ప్రతి ఒక్కరికి తెలుపుచూ యాకోబు రెండు గ్రీకు పదాల కలయిక వలన వచ్చు పదాన్ని ఉపయోగిస్తున్నాడు. మొదటి పదము యొక్క అర్థం "దూరము, చాలా ఎడము" మరియు రెండవ పదము యొక్క అర్థము "ఆవేశం, వేడి, ఉక్రోషము, కోపము" రెండు కలసి "చాలా కోపముగల" ఆలోచనను ఉత్పన్నం చేయుచున్నాయి.

యాకోబు దినమందు చాలామంది క్రైస్తవులలో ఇలాంటి లక్షణాలుండేవి కావని నాలో చిన్న అనుమానం తొంగి చూస్తుంది, బహుశ నిజాన్ని నిష్ఠూరంగా చెప్పాలంటే మనలో చాలామంది ఇటువంటి లక్షణాలతో బాధపడుతుంటారు. చాలా మంది క్రైస్తవులు "ఓ దేవా నాకు ఓపికనిమ్ము ఇప్పుడే యిమ్ము!" అని ప్రార్థన చేసిన మనిషి వలెయున్నారు. మనలను ఎవరైనా దూషిస్తుంటే లేదా మనలను గూర్చి అబద్ధ ప్రచారం చేస్తుంటే యిట్టి స్వభావము నిజమౌతుంది. "పిచ్చిగా ఉండవద్దు, సమతా స్థితిని పొందుడి" అని చెప్పిన పాత మాట గుర్తుందా? సాధారణంగా మనం కోరుకునేదేమనగా పిచ్చితనాన్ని *మరియు* సమతాస్థితిని, మనము ఈ మార్గములో ఉన్నప్పుడు మన భావాలు అన్ని తిన్ననివయ్యేంతవరకు లోకము ఒక చోట ఆగుతుంది. ఈ ఆలోచనలు మరియు భావాలను యాకోబు ఖచ్చితంగా తీసివేయాలనుకున్నాడు.

ఈ ఆలోచన రైతు వర్షాకాలము కొరకు మరియు వర్షము కొరకు వేచియుండుటను గూర్చిన ఉదాహరణలో పునః శక్తివంతమైంది. వెస్ట్ టెక్సాస్‌లో పరిచర్య చేస్తున్న నా $5^1/_2$ ఏళ్ళ కాలంలో నేను ప్రతి రైతుల యొక్క ఓపికను చూసాను. భూమిని సిద్ధపరుచుటకు వారికి తొలకరి వర్షం మరియు పంటను పండునట్టు చేయుటకు కడవరి వర్షం కావలెను. అతిగా తొలకరి వర్షం మొక్కలను నాటుటను ఆలస్యం చేసే మరియు అదే విధంగా ఆ కడవరి వర్షం వలన పంటకు ఆటంకం కలిగించే ప్రమాదం కలదు. కాబట్టి ప్రతి రైతులు ఓపికను (విశ్వాసాన్ని) కలిగియుండకపోతే, వారు జీవితమును సాగించలేరు.

"ప్రభువు వచ్చు పర్యంతము మనము ఓపిక కలిగి జీవించాలని" యాకోబు చెప్పెను. ప్రభువు "రాకడ" అను పదమునకు వెనుకనున్నదే *parousia* యొక్క భావమైయున్నది. రోమా దేశ భాగాలలో, తరచూ ఒక అధికారి పట్టణాల యొద్దకును మరియు సైనిక కేంద్రాల యొద్దకు వస్తుండెడివాడు. ఆయన వచ్చినప్పుడు డబ్బు, ఆస్తులు మొదలగువాటిని గూర్చి ఒకరికి వ్యతిరేకముగా మరొకరికిగల కష్టములను ఆయనకు చెప్పుకొనుటకు ప్రత్యక్షమయ్యేవారు ఈ సమయంలో సమస్త తప్పులన్నీ సరిచేయబడేవి. దీనిని *parousia* అని పిలిచెడివారు. యేసు క్రీస్తు తన *parousia*లో వచ్చినప్పుడు సమస్త ఆత్మీయ తప్పులన్నీ సరిచేయబడతాయి (2 థెస్సలొనీకయులకు 1:6, 7). చెడుగా వ్యవహరించబడిన ప్రతి క్రైస్తవుడు అప్పటివరకు "ఓపిక" కలిగియుండవలెను.

## "స్థిరముగానుండుడి" (5:8)

రెండవ ఆజ్ఞ 8వ వచనములో "మీ హృదయములను స్థిరపరచుకొనుడి" అని యాకోబు

ప్రోత్సాహించిన వచనములో కనపడును (NIV). పరిస్థితులు దారి తప్పిపోయినప్పుడు నిరుత్సాహ పడుట చాలా సులువు. మన చుట్టు జరుగుతున్న వాటిపైనో ప్రజలు మనకు చెప్పేవాటి పైనో లేదా ప్రజలు మనలను ఆదరించు విధానం మీదనో కొన్ని సార్లు మన విశ్వాసం ఆధారపడియుంటుంది. మనపట్ల అన్యాయము వ్యవహరించబడినప్పుడు తరుచూ మన విశ్వాసం బలహీనమైపోతుంది, కాని మన విశ్వాసము మార్పును తేగలదని యాకోబు చెప్పుచున్నాడు. వాస్తవానికి మీ హృదయమును "స్థిరపరచుకొనుడిగా" తర్జుమా చేయబడిన పదాల అక్షరార్థమేమనగా "మీ హృదయములను బలపరచుకొనుడి." దురుసు ప్రవర్తనను మనము సహించులాగున మన విశ్వాసము మన హృదయాలను బలపరుస్తుంది.

మనలను "స్థిరపరచుటకు" చేయుటకు యాకోబు ఒక యోగ్యమైన ప్రకటనను జత పరుస్తున్నాడు, "... ఇదిగో న్యాయాధిపతి వాకిట నిలిచియున్నాడు." మనము క్రొత్త నిబంధనలో తరచూ ఇటువంటి ప్రకటనలు చదువుచున్నప్పుడు మనం భుజాలు ఎగరవేస్తూ, చంకలు తట్టుకొంటూ, "మంచిది, దేవుని యొక్క కాలచక్ర విధానములో అది యింకా సమీపమైయున్నది." కానీ నూతన నిబంధన క్రైస్తవులు ప్రభువు యొక్క ఆకస్మిక రాకడను గూర్చి బోధింపబడి, ఆయన ఎప్పుడైనా రావచ్చు అన్నట్టుగా జీవించారని నేను నమ్ముచున్నాను. నేటి క్రైస్తవులునూ అదే విధంగా జీవించవలసిన వారైయున్నారు. యేసు ఏ సమయమునైనా రానున్నాడని జీవించినట్టయితే ఆపద సమయంలో "స్థిరముగా" ఉండుట కష్టమైనదిగా ఉండదు.

### "సణగకుడి" (5:9)

మూడవ హెచ్చరిక, మరియు కాదను ఆజ్ఞలలో మొదటిది, 9వ వచనములో కనిపిస్తుంది: "సహోదరులారా, ... ఒకనిమీదనొకడు సణగకుడి." మనము దానిలో జీవించుచున్నప్పుడు యాకోబు మనలను కొట్టును! మన మార్గములో ఆపద వచ్చినప్పుడు, మన చుట్టూ ఉన్న వారినుండి ప్రాముఖ్యముగా మన క్రైస్తవ సహోదరులనుండి దురుసు ప్రవర్తన వచ్చినప్పుడు సణగుట చాలా సులువు. మనపట్ల మనం అనుకున్న విధంగా ప్రవర్తించనివారి చెడుగుణాలను వింటూ ఉంటే మన చుట్టూ ఉండేవారి వద్ద మన బాధ గొంతువిప్పుతుంది.

సణగు లేదా నొప్పి కలిగించు మరియు చాడీలు చెప్పు సంఘ సభ్యులను క్షమించుటకు అలవాటు పడ్డాము. మనము, "ఆయన అలాంటివాడే" లేదా "ఆయన వ్యతిరేఖమైన వ్యక్తిత్వముకలవాడు" అని దుర్భలమైన విమర్శలు చేస్తాము. మనము తరచూ సణుగువాటిని క్షమిస్తామా, లేదా ఆయన సణుగుడు పెద్ద విషయం కాదన్నట్టుగా ఆయనకు బత్తెములు చెల్లిస్తాము. దేవుడు అట్టి దుష్ట గుణములను అల్పమైనవిగా చూడలేదు. మీరు దురుసుగా లేదా చెడ్డగా వ్యవహరించబడినప్పటికి, మీ విశ్వాసము మీ సహోదరునికి వ్యతిరేకముగా సణగ కుండా ఉంచును అని దేవుడు చెప్పుచున్నాడు. ఈ చెడ్డగా మాట్లాడు విధానమును దేవుడు పరిగణించినంత తీవ్రంగా పరిగణించటం మొదలు పెట్టకుంటే పాపపూరితమైన మాటలు మాట్లాడు సభ్యులచే సంఘము నాశనమగును.

సణుగకుండనుండుట యొక్క ప్రాముఖ్యతను ఒత్తి చెప్పుటకు పరిశుద్ధాత్మ యాకోబు ద్వారా అట్లు చేయువారు తీర్పుతీర్చబడుదురని హెచ్చరించెను. అట్టి సణిగెడి వారియొక్క తీర్పు తక్షణమే జరుగునది ఎందుకనగా "న్యాయాధిపతి వాకిట నిలిచియున్నాడు." మనము

ఒకనియెడల ఒకరము సణుగుటనుబట్టి తీర్పుతీర్చుటకు యేసును న్యాయాధిపతిగా కలిగియుండుట ఎంతో భయంకరము.

### "ప్రమాణము చేయకుడి" (5:12)

మన విశ్వాసము మనము మాట్లాడుచున్న విధానములో మార్పును తేవలసినదైయున్నదని యాకోబు చెప్పుచున్నాడు. మనము ఒట్టు పెట్టుకొనకూడదని ఆయన చెప్పెను (5:12). మన నాలుకను భయంకరంగా ఉపయోగించుటకు అనుమతించినప్పుడు ప్రజలు మనలను అవకాశముగా వాడుకొనుటకు సులువుగా ఉండును. ప్రపంచము నిజముగా ఎంత అసభ్యముగా యున్నదో గ్రహించుటకు మాత్రమే ప్రపంచము యొక్క ప్రజలతో సమయాన్ని గడుపవలసినవారైయున్నాము. మన విశ్వాసము మార్పును తేగలదు, పరిస్థితులు చెడ్డవైనప్పటికి మనము మన నాలుకను అదుపులో ఉంచవచ్చును.

భ్రష్టత్వం చాలా సులువైన చెడ్డ క్రియ మరియు సమాజము చేత అంగీకరించబడి క్రైస్తవులకు ఉచ్చుగా ఉంది. మన మాట సహజంగాను మరియు సరళంగా నుండునట్టు చూడమని మరియు లోకము యొక్క ఉప్పైన సంభాషణలో కలవకుండా చూడమని యాకోబు చెప్పెను. క్రైస్తవులు వారు మాట్లాడుచున్న వాటికిని మరియు వారు విశ్వసించిన దానికిని పొంతన లేకుండునట్టు తమ మాటలను అనుమతించుట విషాదకరము. పరిస్థితులు కఠినంగా ఉన్నప్పటికి మనము చెప్పుచున్న దానిలో మన విశ్వాసము మార్పును తేగలదు.

### ముగింపు

ప్రభువుచేత పిలువబడినప్పుడు, ఆయన గులాబీల పాన్పుపై పరుండుటకు మనలను పిలువలేదు. క్రైస్తవ జీవితము జీవించుట చాలా కఠినమైనది. ప్రత్యేకముగా యిట్టి స్థితి, మనయెడల సరియైన విధముగా ప్రవర్తించుదురనుకున్నవారు మన యెడల తప్పు చేసినప్పుడు చాలా కష్టముగా ఉంటుంది. మనలను ప్రేమించవలసినవారు మనలను దూషించిన యెడల, మనము గుర్తుంచుకోవలసిన విషయాలు (1) ఓపిక కలిగియుండుట, (2) హృదయములను స్థిరపరచుకొనుట, (3) సణుగకుండ యుండుట, (4) ప్రమాణము చేయకుండుట.

మనకు నిరీక్షణనందించుటకు, శ్రమలలో ఓపిక కలిగి జీవించిన వారి మాదిరి మనకివ్వబడింది. మొదట, మనము ప్రవక్తలను గూర్చి ఆలోచించ కోరబడ్డాము. ఏలీయా, యెషయా, యిర్మీయా, యెహెజ్కేలు, దానియేలు మరియు హోషేయ ఎదుర్కొనిన శ్రమలను మరియు వారు చూపిన ఓపికను గూర్చి ఆలోచించండి. యాకోబు, యోబు యొక్క సహింపును ఆలోచించుమని చెప్పెను. నా అభిప్రాయములో, తన "సహింపు" అను పదములో వేరొక తర్జుమా యొక్క పదము "ఓపిక" కంటె మేలైనదిగా ఉంది. అన్నింటికంటే యోబు ఎక్కువగా సహింపును కలిగియుండెను. ఈ మాదిరులన్ని కూడ మనకొరకు నిరీక్షణతో నిండుకొనినవి, ఎందుకంటే అవి మనకు సమస్తమును సాధ్యమని చూపుచున్నాయి.

పరిస్థితి దారితప్పినప్పుడు మన విశ్వాసము మార్పు తెచ్చులాగున అనుమతించుటకు దేవుడు మనలను బలపరచుగాక.